

సిద్దిపేట : మంత్రి హరీశ్‌రావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన రంగధాంపల్లి గౌడ సంఘం సభ్యులు



సిద్దిపేట కమాన్ : మంత్రి హరీశ్‌రావుకే మా ఓటు అని తెలియజేస్తూ కౌన్సిలర్ రవీందర్‌కు రూ.500 అందజేస్తున్న భవాని



సిద్దిపేట కమాన్ : మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సుకు మద్దతు పత్రాన్ని అందజేస్తున్న గోశాల కమిటీ సభ్యులు



సిద్దిపేట టౌన్ : హరీశ్‌రావుకే మా ఓటు అని ఇంటి ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అభిమాని



సిద్దిపేట టౌన్ : 19 వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ గ్యాదరి రవీందర్

## బీఆర్‌ఎస్ హయాంలో
# ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- నియోజకవర్గంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం
- మంత్రి హరీశ్‌రావుకు పలు కుల సంఘాల మద్దతు

నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 24 : నియోజకవర్గంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు చేరాయని తెలిపారు. మంత్రి హరీశ్‌రావుకు పలు కుల సంఘాలు, గ్రామాలు మద్దతు తెలిపాయి. సిద్దిపేటలో వివిధ వార్డుల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు గౌడ కులస్తులు మూడోసారి కేసీఆరే సీఎం కావాలని ఆకాంక్షిస్తూ తాటిచెట్టు ఎక్కి జై కేసీఆర్.. జై హరీశ్‌రావు అని నినాదాలు చేశారు. ఇతర పార్టీల నాయకులు మా ఇంటికి ప్రచారానికి రావొద్దని 20వార్డులో ఓ ఇంటి ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. వార్డులో సుమారు 30 ఇండ్ల ఎదుట ఫ్లెక్సీలు కట్టారు.



సిద్దిపేట రూరల్ : గీత కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న సర్పంచ్ నరేశ్‌గౌడ్



సిద్దిపేట అర్బన్: మద్దతు పత్రాన్ని అందజేస్తున్న పొన్నాల ఆటో కార్మికులు

## మంత్రి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

- మొదటి ఈవీఎంలో రెండో నెంబర్‌పై కారు గుర్తుకు ఓటేయాలి
- సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎన్నికల ఏజెంట్ మోహన్‌లాల్

సిద్దిపేట, నవంబర్ 24 : సిద్దిపేట అభివృద్ధి ప్రదాత.. నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్న నాయకుడు మంత్రి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎన్నికల ఏజెంట్ మోహన్‌లాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటను దేశంలో అగ్రగామిగా నిలిపాడన్నారు. మంత్రి రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తారన్నారు. నిత్యం ప్రజల యోగ క్షేమాలు తెలుసుకుంటూ ఆపదలో ఉంటే ఆదుకుంటారన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకుడు హరీశ్‌రావును భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు.

## వ్యక్తికి రూ.50వేల జరిమానా

సిద్దిపేట టౌన్, నవంబర్ 24 : బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.50 వేల జరిమానా విధించామని సీపీ శ్వేత తెలిపారు. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన వంగ ఐలేశ్ బెల్ట్ షాప్ నడుపుతున్నాడు. స్థానికుల సమాచారంతో వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి అతడిపై కేసు నమోదు చేశారు. ఐలేశ్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని చెప్పారు. విచారణ జరిపిన తహసీల్దార్ రూ.50 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## ముస్లింల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ కృషి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ నాయకులు

సిద్దిపేట, నవంబర్ 24 : ముస్లింల సంక్షేమం కోసం మంత్రి హరీశ్‌రావు కృషిచేస్తున్నారని మైనార్టీ నేతలు బాబ్ జానీ, ఆదాబ్ మోహిజ్, అసిఫ్, షవుకత్, అజీజ్, లైక్, ముక్తార్, జాఫర్, అయాన్ బాబా, అఫ్సర్, తెహసీన్, రియాజ్, మోహిన్, అజర్, ఫరీద్, హాఫీజ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీజేపీ కాం గ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. నిరంతరం అండగా ఉంటున్న హరీశ్‌రావుకు ఓటేసి గెలిపిద్దామన్నారు. కొంతమంది యువకులు మంత్రి హరీశ్‌రావు సిద్దిపేట ముస్లింల కోసం ఏమి చేయలేదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రం లో లేని విధంగా ఆఖరి సఫర్ వాహనాన్ని సిద్దిపేట ముస్లింలకు మంత్రి హరీశ్‌రావు అందించారన్నారు.

## 108 ఈఎంటీ, పైలెట్‌కు నేషనల్ సేవియర్ అవార్డు



అవార్డు అందుకుంటున్న ఈఎంటీ అశోక్

చిన్నకోడూరు, నవంబర్ 24 : గతేడాది రంగనాయకసాగర్ పనులు చేసుకునే ప్రేమ్‌నాథ్ యాదవ్, కవితాకుమారి దంపతుల కుమార్తె 23 రోజుల చిన్నారి సుబ్బులక్ష్మికి స్నానం చేయిస్తున్న క్రమంలో నీళ్లు మింగి ప్రాణాపాయస్థితికి చేరింది. సమాచారం అందుకున్న ఈఎంటీ అశోక్, పైలట్ వెంకట్ ఘటనా స్థలానికి చేరుకొని సీపీఆర్ ద్వారా కాపాడారు. వీరి సేవలను గుర్తించిన జీవీఆర్ సంస్థ చైర్మన్ జీవీకే కృష్ణారెడ్డి శుక్రవారం నేషనల్ సేవియర్ అవార్డు అందజేశారు.

## బల్క్ ఎస్‌ఎంఎస్‌లు, అభ్యంతరకర పోస్టులు పెడితే చర్యలు : సీపీ

సిద్దిపేట అర్బన్, నవంబర్ 24 : ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల కమిషనర్ జారీ చేసిన నిబంధనలు ఉల్లంఘించేలా బల్క్ ఎస్‌ఎంఎస్‌లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా అభ్యంతరకరమైన సందేశాలు ప్రసారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ శ్వేత హెచ్చరించారు. రాజకీయ ఉద్దేశంతో కూడిన ఎస్‌ఎంఎస్‌లు, అభ్యంతరకర పోస్టులు పెట్టే వారి వివరాలు 8712667306, 8712667100కు సమాచారం అందించాలన్నారు.

## జిల్లాలో 2.12 కోట్ల నగదు పట్టివేత

సిద్దిపేట అర్బన్, నవంబర్ 24 : శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ల్లో ఇప్పటి వరకు రూ.3.20 కోట్ల విలువైన రెండున్నర లక్షల లీటర్ల అక్రమ మద్యం, రూ.2.12కోట్ల నగదు, 13.7 కిలోల వెండి, 300 కిలోల గంజాయిని పట్టుకొని సీజ్ చేసినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద సిబ్బందిని మరింత అప్రమత్తం చేసి ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు.

## ఓటు వేసిన ఉద్యోగులు

సిద్దిపేట అర్బన్, నవంబర్ 24 : జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో 1875మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఓటు ఉండి ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న 2,101 మంది ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా వారు పని చేస్తున్న కలెక్టర్లకు పోస్టల్ బ్యాలెట్లు పంపించామన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహిసున్న వారు నేడు సిద్దిపేట కలెక్టరేట్‌లో ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు.

## ఓటు వజ్రాయుధం

సిద్దిపేట అర్బన్, నవంబర్ 24 : ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు ప్రాధాన్యత చాలా గొప్పదని త్రీటౌన్ సీఐ భానుప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్కటూర్, ఎల్లుపల్లి, మిట్టపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాల అధికారులు, సిబ్బంది, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

KIDNEY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

CHANGE OF NAME

★I, ANURADHA BISHAM, W/o. Bisham Anjaneyulu, R/o. 1-93/1, Minpur, Pulkal, Sangareddy, Telangana-502 293, have Changed My Name to BISHAM MANJULA for all future purposes.
NT-320559

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.